# ఎంజీఐటీలో వేద గణిత సదస్సు




వేదగణిత సదస్సులో మాట్లాడుతున్న వక్త

**మణికొండ:** గండిపేటలోని మహాత్మాగాం ధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ) కళాశాలలో మంగళవారం 'వాస్తవిక ప్రపంచంలో వేద గణిత శాస్త్ర సారూప్యత, ఉపయోగాలు' అంశంపై ఒక రోజు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదగణితంలో ప్రావీణ్యులైన అధ్యాపకులు మాట్లాడుతూ.. రాబోయే తరానికి వేదగణితం ఎంతో అవసరమన్నారు. బాల్య దశ నుంచే పాఠశాలల్లో బోధించాలన్నారు. సదస్సులో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం. సత్యనారాయణరెడ్డి, వేద భారతి వేదిక్ మాథమెటిక్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీఎస్ఎస్ అవధానులు, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కె.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి రంగారెడ్డి
Wed, 25 September 2019
https://epaper.sakshi.com/c/43982348

# గణితం అభివృద్ధిలో రుషుల కృషి కీలకం



సదస్సులో మాట్లాడుతున్న డా.అవధానులు

**నార్సింగి న్యూస్‌టుడే:** గణితానికి సంబంధించి వివిధ అంశాల రూపకల్పనలో రుషులు చేసిన కృషి ప్రశంసనీయమని వేదభారతి వేదిక్ గణిత విభాగం డైరెక్టర్ డా. ఆర్‌వీఎస్‌స్ అవధానులు అన్నారు. వేదానికి, గణితానికి ఉన్న సంబంధాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. గండిపేట ఎంజీఐటీ కళాశాలలో వాస్తవిక ప్రపంచంలో వేదగణిత సారూప్యత ప్రస్తుత, ఉపయోగాలు అనే అంశంపై ఏర్పాటు చేసిన జాతీయస్థాయి వర్క్‌షాపులో ఆయన పాల్గొని ప్రసంగించారు. కంప్యూటర్ సైన్స్‌కు సంబంధించిన వివిధ అంశాలకు వేదగణితం ఎలాంటి పరిష్కారాలు చూపుతుందో ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ డా. కె.రాజశేఖర్ వివరించారు. సీడీ-డీఆర్‌డీఎల్ సాంకేతిక విభాగం డైరెక్టర్ డా. దేబాషిష్ చక్రబర్తి మాట్లాడుతూ క్షిపణి ప్రయోగాలలోని వివిధ దశలలో ఎదుర్కొంటున్న సవాళ్లను గణిత శాస్త్రం ఎలాంటి పరిష్కారాలు చూపుడుతుందో వివరించారు. ప్రొ. ఎం.సత్యనారాయణరెడ్డి అధ్యక్షతవహించిన ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన ప్రొ. సీఆర్‌కె రెడ్డి, ప్రొ. డి. విజయలక్ష్మి, ప్రొ. రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.